
- భక్తిశ్రద్ధలతో గణేశ్ నిమజ్జనం
- కన్నుల పండువగా శోభాయాత్ర నిర్వహించిన భక్తులు
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు

వెళ్లిరా.. వినాయకా



ఆసిఫాబాద్/ఆసిఫాబాద్‌రూరల్/చింతలమానేపల్లి/కెరమెరి/దహెగాం/రెబ్బెన/పెంచికలపేట/బెజ్జూరు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఒకవైపు డప్పుల శబ్ధం.. మరో వైపు జైజై గణేశా, గణపతి బొప్పా మోరియా అంటూ నినా దాలు. విగ్రహాల ముందు చిందేస్తున్న యు వత. ఇలా శుక్రవారం కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సందడి నెలకొంది. జిల్లా వ్యాప్తంగా ఆయా కూడళ్లలో గణనాథుల విగ్రహాలు ప్రతిష్ఠించిన భక్తులు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు ముగిసిన అనంతరం శుక్రవారం గణనాథుల ప్రతిమలకు భక్తిశ్రద్ధలతో శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. భారీ బందోబస్తు, పటిష్ట ఏర్పాట్లతో నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. శోభా యాత్ర సందర్భంగా రంగుల రంగుల విద్యుత్ దీపాల వెలుగులు, చిన్నా పెద్ద చిందులు, మహి ళల కోలాటాలతో ఆసిఫాబాద్ పట్టణం అధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఆసిఫాబాద్ జిల్లా కేం ద్రంలో భక్తుల కొలాహలం మధ్య వినాయక విగ్ర హాలను ఘనంగా పెద్దవాగులో నిమజ్జనం చేశారు. పట్టణంలోని వివిధ కాలనీలలో కొలువు దీరిన 60 విగ్రహాలను ప్రత్యేక వాహనాలలో అందంగా అలంకరించి ప్రధాన వీదుల గుండా శోభాయాత్ర నిర్వహించారు. చిన్నపెద్ద తేడా లేకుండా భక్తి గీతాలతో నృత్యాలు చేస్తూ



బైక్‌పై బందోబస్తును పరిశీలిస్తున్న ఎస్పీ కాంతిలాల్ పాటిల్, ఏఎస్పీ చిత్తరంజన్

శోభ యాత్రలో పాల్గొన్నారు. వినాయక విగ్రహాలను పట్టణంలోని వివేకానందచౌక్, అంబేద్కర్ చౌక్, గాంధీచౌక్, బ్రహ్మణవాడ, రావులవాడ, రాజంపేట, కంచుకోట మీదుగా పెద్దవాగుకు తరలించారు.. నిమజ్జన వేడుకల్లో అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు ఏఎస్పీ చిత్తరంజన్ నేతృత్వంలో పట్టణ సీఐ బాలాజీ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఎ స్సైలు, పోలీసు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహిం చారు.

పెద్దవాగు వద్ద విగ్రహల నిమజ్జనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మున్సిపల్, పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. భారీ వర్షాల కారణం గా పెద్దవాగు నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేశారు. పెద్ద విగ్రహలను నిమజ్జనం చేసేందుకు క్రేన్‌లను ఏర్పాటు చేశారు. నిమజ్జన వేడుకలను ఆర్డీవో లోకేశ్వర్‌రావు, తహసీల్దార్ రీయాజ్‌ఆలీ, మున్సిపల్ కమిషనర్ గజానంద్‌లు పర్యవేక్షించారు. భక్తుల సౌకర్యర్థం అయా సం ఘాల ఆధ్వర్యంలో మంచినీరు, పులిహోర ప్యాకే ట్లను పంపిణీ చేశారు. శనివారం తెల్లవారుజాము వరకు నిమజ్జన వేడుకలు కొనసాగాయి. చింతల మానేపల్లి మండల వ్యాప్తంగా వినాయక నిమజ్జన వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నా రు. నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలు అందున్న గణ నాథులను భక్తులు బాజా భజంత్రీలు, కోలాటాలు, నృత్యాలు చేస్తూ గ్రామపెద్దలు, గణేష్ మండలీల నిర్వహ కులు, యువతీ, యువకులు గ్రామ సమీ పంలోని వాగుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేశారు. బెజ్జూరు మండలంలో శుక్రవారం పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం వేడుకలను భక్తులు ఘ నంగా నిర్వహించారు. గణనాథుల లడ్డు వేలం నిర్వహించారు. వేలం పాటలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దక్కించుకున్నారు. కెరమెరి మండల కేంద్రంతో పాటు గోయగాం, సావర్‌ఖేడ గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా పోలీసులు గట్టి బందో బస్తు నిర్వహించారు. దహెగాం మండల వ్యాప్తంగా వినాయక నిమజ్జనంను భక్తులు ఘనంగా నిర్వహించారు. నవరాత్రుల పాటు ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథులకు భక్తులు బాజా భజం త్రీలు, కోలాటాలు, నృత్యాలు చేస్తూ యువతీ కువులు గ్రామాల సమీపంలోని పెద్దవాగు, ఎర్ర వాగు, చెరువులలో నిమజ్జనం చేశారు.లడ్డు, కల శం, పండ్ల వేలం పాటలో పలువురు పోటీ పడి దక్కించుకున్నారు. పెంచికలపేట, రెబ్బనలో నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.



ఆసిఫాబాద్‌లో శోభాయాత్రలో నృత్యం చేస్తున్న మహిళలు



శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు







చింతలమానేపల్లిలో గణనాథుడిని నిమజ్జనానికి తరలిస్తున్న గ్రామస్థులు, ఆసిఫాబాద్‌లో శిశుమందిర్ విద్యార్థుల నృత్య ప్రదర్శన, దహెగాంలో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ఉపాధ్యాయ దంపతులకు సన్మానం



ఉపాధ్యాయుడు రంగయ్య, ఆయన సతీమణిని సన్మానిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

కెరమెరి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని సావర్‌ఖేడ పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు కేడర్ల రంగయ్య, అతని భార్య వీణ దంపతులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. సావర్‌ఖేడ పాఠశాలలో గత కొన్నేళ్లుగా పని చేస్తున్న రంగయ్య 2021లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు పొందారు. ఆయన భార్య వీణ కొన్నేళ్లుగా భర్త పని చేస్తున్న పాఠశాలలో వేతనం తీసుకోకుండా స్థానిక గ్రామంలో ఉంటూ విద్యాబోధన చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సావర్‌ఖేడ పాఠశాలను తప్పకుండా సందర్శిస్తానని తెలిపారు.

ఆర్థిక వ్యవస్థకు కేంద్రం ఊతం



మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం

కాగజ్‌నగర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక వ్యవస్థల బలోపేతానికి కేంద్రం చర్యలు తీసుకుంటున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం తెలిపారు. స్థానికంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణల్లో పీఎం మోడీ ఆధ్వర్యంలో ఏకంగా తగ్గించినట్టు పేర్కొన్నారు. అనూహ్యంగా జీఎస్టీ ధరలు తగ్గడంతో రాష్ట్రాలకు పెను భారం ఉండదన్నారు. వీటితో పాటు వివిధ ఉత్పత్తులపై జీఎస్టీ పన్ను శాతాన్ని కూడా తగ్గించటంతో ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చినట్లు చెప్పారు. కాంగ్రెస్ హాయాంలో ఇలాంటి సంస్కరణలు ఎన్నడు జరుగలేదన్నారు. ఎమ్మెల్యే హరీష్ బాబు మాట్లాడుతూ సిర్పూరు రైల్వేస్టేషన్‌లో 8 కొత్త రైళ్లకు హాల్టింగ్ ఇచ్చినట్లు చెప్పారు. వీటితో పాటు మరిన్ని రైళ్ల కూడా త్వరలోనే హాల్టింగ్ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ వీరభద్రచారి, పట్టణ అధ్యక్షులు ఆర్మీశివ, మాజీ కౌన్సిలర్ సిందం శ్రీనివాస్, బాల్క శ్యాం, అరుణ్ లోయా, తిరుపతి, సంతోష్ ఠాగూర్, సదానందం, కోట వేణు సాయి, అనిల్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



విద్యార్థులతో కలిసి యోగా చేస్తున్న సంక్షేమాధికారి మధుకర్

వాంకిడి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): యోగాతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు ప్రశాంత జీవన శైలి సొంతమవుతుందని బీసీ హాస్టల్ వెల్ఫేర్ అధికారి మధుకర్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాల్లో ఆయూష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి అష్టాంగ ప్రణయాలు శారీరక ఆరోగ్యానికి, దృఢమైన శరీరానికి సూర్యనమస్కారాలు, అసరాలు చాలా ఉపయోగపడుతాయ న్నారు. విద్యార్థులు నిత్యం యోగా ప్రాణాయం, సూర్యనమస్కారాలు చేయడం వల్ల వారి యొక్క జ్ఞాపకశక్తి పెరిగి ఆరోగ్యంగా ఉండి విద్యలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి యోగా దోహదపడుతుందని అన్నారు. యగాతోనే సర్వ మానవాళికి సంపూర్ణ ఆరోగ్య భాగ్యం లభిస్తుందన్నారు. మూడు రోజుల యోగా శిబిరంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన యోగా శిక్షకుడు దోడ్డాజీని ఆయన అభినందించారు.

మద్యం పట్టివేత

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన ఓ వ్యక్తి సాయిబాబా ఆలయం ఎదుట అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు సీఐ సిబ్బందితో శుక్రవారం రాత్రి దాడి చేయగా సుమారు రూ. లక్ష విలువైన మద్యం పట్టుబడింది. బెల్టు దుకాణం నిర్వహిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేశామని సీఐ బాలాజీ వరప్రసాద్ తెలిపారు.

పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

జైనూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వివిధ కాలనీలలో కొలువుదీరిన గణనాథుల నిమజ్జనం కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమెత విశ్వనాథ్‌రావ్ కోరారు. మండల కేంద్రంలోని పవర్ హౌస్ గణేశ్ యూత్ మండలి వద్ద చైర్మన్ భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులతో కలిసి సామూహిక భోజనంలో పాల్గొన్నారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. విగ్రాహలు నిమజ్జనానికి తరలిస్తున్న సమయంలో విద్యుత్ తీగల పట్ల ఆప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆదేవిధంగా రాత్రి సమయాల్లో నిమజ్జనం నిర్వహించే చెరువు స్థలంలో విద్యుత్ దీపాలు అమర్చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ చిర్లే లక్ష్మణ్, ఈవో ఆనంద్, సీనియర్ నాయకులు మేస్రాం అంబాజీ, మాజీ సర్పంచులు మడావి భీంరావ్, ఆత్రం జాలీంషావ్, పంద్ర షేకు, పెందూర్ ప్రకాష్ జనార్దన్, గోపాల్, పొలిపెల్లి నరెందర్ తదితరులు పాల్గొన్నారు.



గణనాథుడుకి పూజలు చేస్తున్న నాయకులు

గణనాథుల నిమజ్జనానికి సర్వం సిద్ధం

- నేడు గంగమ్మ ఒడికి చేరనున్న గణేశుడు
- కాగజ్‌నగర్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అధికారులు



గణేశ్ నిమజ్జన స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు(ఫైల్)

కాగజ్‌నగర్/కాగజ్‌నగర్‌టౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గణనాథుల నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న వినాయకుడు శనివారం శోభా యాత్రకు గంగమ్మ చెంతకు చేరనున్నారు. గణేశ్ నిమజ్జనోత్సవానికి అధికారులు పూర్తి ఏర్పాట్లు చేశారు. గణేశ్ మండపాల వద్ద ఏర్పాటు చేసిన గణనాథులు గత తొమ్మిది రోజుల పాటు ఘనంగా నవరాత్రోత్సవాలను పూర్తి చేసుకొని నిమజ్జనం శనివారం నిర్వహించేందుకు అంతా సిద్ధమవుతున్నారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీలోని మున్సిపల్ అధికారులు, రెవెన్యూ, పోలీసులు సమన్వయంతో పని చేసి నిమజ్జమహోత్సవానికి ఏర్పాట్లు చేశారు. కాగజ్‌నగర్ మున్సిపాల్టీలోని విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు సమీప పెద్దవాగులో ఏర్పాట్లు చేశారు. నిమజ్జన కేంద్రం వద్ద లైట్లు, కంట్రోల్ రూం ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం చేసేందుకు అధికారులు క్రేన్‌ను తెప్పించారు. అందుబాటులో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. నిమజ్జనం చేసే స్థలాలను చిన్న పిల్లలను తీసుకరావద్ద అధికారులు మండలీల వారికి సూచించారు. సిర్పూరు డివిజన్‌లో సమస్యాత్మక ప్రాంతాలను అధికారులు గుర్తించారు. జిల్లా ఎస్పీ క్రాంతిలాల్ ఆధ్వర్యంలో ఏఎస్పీ చిత్తరంజన్ రెండ్రోజులుగా పూర్తి స్థాయిలో పర్యవేక్షించారు. ఈ నిమజ్జన కార్యక్రమానికి 400 మంది పోలీసు సిబ్బందితో నిమజ్జన కార్యక్రమానికి నిర్వహించనున్నారు. విగ్రహాలను తరలించేందుకు విద్యుత్ వైర్లు ఆటంకం లేకుండా ఉండేందుకు సబ్ డివిజన్ ఇంజనీర్ నాగరాజు ఆధ్వర్యంలో టెక్నికల్ అధికారి జగన్ పర్యవేక్షణలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అలాగే రూట్ మ్యాప్ వద్ద విద్యుత్ వైర్లు సమస్య లేకుండా నూతనంగా పోల్స్‌ను ఏర్పాటు చేశారు. కాగజ్‌నగర్‌లోని గజముఖ గణనాధ మండలి వద్ద ఏర్పాటు చేసిన 19 అడుగుల విగ్రహం తరలించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందుకు ప్రత్యేక రూట్ మ్యాప్ ఇచ్చారు. 19 అడుగుల విగ్రహం వాహనంపైకి తరలిస్తే మరో మూడు అడుగు పెరిగే అవకాశం ఉండడంతో ముందస్తుగానే ప్రణాళిక ఇచ్చారు. ఈ మార్గం విద్యుత్ వైర్లను తొలగించారు. అలాగే చెట్ల కొమ్మలను కూడా కొట్టేశారు. నిమజ్జనం చేసే స్థలం వరకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లతో పాటు పెద్దవాగు రోడ్డు వరకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. డీజేలకు అనుమతి ఇవ్వలేదు.

నిమజ్జన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

కాగజ్‌నగర్, (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పెద్దవాగు నిమజ్జన స్థలాన్ని శుక్రవారం ఎమ్మెల్యే హరీష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలు నిమజ్జానికి తీసుకుంటున్న ఏర్పాట్లపై అధికారులతో అడిగి తెలుసుకున్నారు. పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక నాయకులు అధికారులు తదితరులు ఉన్నారు.



నిమజ్జన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు

గణనాథులకు ప్రత్యేక పూజలు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పట్టణం, మండలంలో నెలకొల్పిన గణనాథుడి విగ్రహాల వద్ద శుక్రవారం ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు పూజలు చేశారు. జడ్పీ మాజీ ఇన్‌చార్జి చైర్మన్ కోనేరు కృష్ణారావు ఓం శ్రీ సాయి గణేశ్ మండలి వద్ద అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగజ్‌నగర్ కాపువాడలో ఉన్న విగ్రహం వద్ద జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్, సబ్ కలెక్టర్ శ్రద్ధాశుక్లా పూజలు చేశారు.

సిర్పూర్(టి), (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని డౌనల్ ఏరియాలోని భజరంగ్‌దళ్ గణేశ్ మండపంలో ప్రతిష్టాపించిన గణాధుడిని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పలు వేర్వేరుగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండలీల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ డీఎస్పీగా వహిదుద్దీన్



వహిదుద్దీన్

కాగజ్‌నగర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ డీఎస్పీగా వహిదుద్దీన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన డీఎస్పీ రామానుజం పదోన్నతిపై బదిలీ అయ్యారు. హైదరాబాద్‌లో రోడ్ సెఫ్టీ విభాగంలో పనిచేసిన వహిదుద్దీన్‌ను కాగజ్‌నగర్‌కు బదిలీ చేశారు.

పోస్టర్ల ఆవిష్కరణ

రెబ్బెన, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఇఫ్టూ) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించే సదస్సుకు సంబంధించిన పోస్టర్లను రెబ్బెన మండలం గోలేటిలో శుక్రవారం ఇఫ్టూ సభ్యులు ఆవిష్కరించారు. జిల్లా నాయకుడు తిరుపతి మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఇఫ్టూ ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో సదస్సు జరుగుతున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో గోలేటి ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు పోశం, శ్రీనివాస్, సోమయ్య, లచ్చన్న, లక్ష్మి, శ్రీమతి పాల్గొన్నారు.

వంతెన నిర్మించాలి

దహెగాం సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జెండాగూడ గ్రామానికి వెళ్లే ఒర్రెపై వంతెన నిర్మించాలని శుక్రవారం గ్రామస్థుడు ఇంద్రసేన్ ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే హరీష్‌బాబులకు వినతి పత్రం సమర్పించారు. వంతెన లేక పోవడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని, చర్యలు తీసుకోవాలని కోరారు.

నేడు జడ్పీటీసీ, ఎంపీటీసీ ముసాయిదా ఓటరు జాబితా

10న తుది జాబితా ప్రచురించాలని ఎస్ఈసీ ఆదేశం

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 5 (ఆంధ్ర జ్యోతి): జిల్లా పరిషత్, ప్రాదేశిక నియోజక వర్గం, మండల ప్రాదేశిక నియోజకవర్గం ఓటర్ల ముసాయిదా జాబితా ప్రకటించి వాటిపై అభ్యంతరాలు స్వీకరించి, తుది జాబితా ప్రచురణకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జడ్పీ సీఈవోలు ఆయా మండలాల ఎంపీడీవోలు, ఎంపీవోలకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు సంబంధించిన ముసాయిదా ఓటరు జాబితాతో పాటు, పోలింగ్ స్టేషన్ల జాబితాలను జడ్పీ, మండల పరిషత్తులో ప్రచురించాలని ఆదేశాలు అందాయి. మంగళవారం జిల్లాస్థాయి, మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలని ఎన్నికల సంఘం సూచించింది. వాటిపై అభ్యంతరాలుంటే ఈనెల 8న లిఖిత పూర్వకంగా దరఖాస్తుకు అవకాశం కల్పించారు. వాటి ని ఈనెల 9లోగా పరిష్కరించి, 10న తుది జాబితా ప్రచురించాలని ఎస్ఈసీ ఆదేశించింది.



జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం

జిల్లాలోని 15 మండలాల పరిధిలో..

జిల్లాలోని 15 మండలాల్లో 15 జడ్పీటీసీ, 127 ఎంపీటీసీ స్థానాలను ఖరారు చేశారు. ఒక్కో ఎంపీటీసీ పరిధిలో జనాభా ప్రకారం రెండు, మూడు జీపీలు వచ్చే విధంగా ప్రణాళికలు రుపొందించారు. జిల్లాలో రెండు విడతల్లో ఎన్నికల నిర్వహణకు అధికారులు ప్రతిపాదనలు పంపారు. మొదటి విడతలో కాగజ్‌నగర్ డివిజన్‌లో ఏడు మండలాలతో పాటు ఆసిఫాబాద్ డివిజన్‌లోని రెబ్బెన, రెండో విడతలో ఆసిఫాబాద్ డివిజన్‌లోని మిగతా ఏడు మండలాల్లో ఎన్నికలు నిర్వహించేలా ప్రతిపాదించారు. జిల్లాలో 3,53,904 మంది ఓటర్లు ఉన్నారు. 15 జడ్పీటీసీ స్థానాలు, 127 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. 693 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. కాగా జడ్పీ, మండల పరిషత్‌ల కాలపరిమితి గతేడాది జూలై 5తో ముగిసింది. 13 నెలలుగా జిల్లా పరిషత్‌లకు కలెక్టర్లు ప్రత్యేకాధికారులుగా, మండల పరిషత్‌లకు జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేకాధికా రులుగా వ్యవహరిస్తున్నారు. గ్రామాల్లో తాగు నీటి సరఫరా, రోడ్లు, వంతెనలు, ఎస్సీ సబ్‌ప్లాన్, దళిత వాడల అభివృద్ధి పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మూత్రశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్ల నిర్మాణాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు వచ్చేవి. పాలకవర్గాలు లేకపోవడంతో వాటి రాక నిలిచిపోయింది.

వీధి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలు

కాసిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ సమీపంలో ముత్యంపల్లికి చెందిన 9 ఏళ్ల చిన్నారి జున్నుపై శుక్రవారం వీధి కుక్కలు దాడి చేయడంతో తీవ్ర గాయాలపాలైంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం జున్ను తల్లి చొప్పరి లక్ష్మీ మోడల్ స్కూల్‌లో దినసరి కూలీగా పనిచేస్తుంది. పాఠశాలకు సెలవు కావడంతో జున్ను తల్లితోపాటు మోడల్‌స్కూల్‌కు వెళ్లింది. కూతురు వెంట వచ్చిన విషయాన్ని తల్లి గమనించక బడిలోకి వెళ్లిపోయింది. రోడ్డుపై తిరుగుతున్న వీధి కుక్కలు జున్నుపై ఒక్కసారిగా దాడి చేసి నోట కరుచుకుని పరిగెత్తాయి. చిన్నారి అరుపులు విన్న స్థానికులు కుక్కలను వెంబడించి కుక్కల బారి నుంచి కాపాడారు. ఈఘటనలో జున్ను స్పృహకోల్పోయింది. దీంతో చిన్నారిని వెంటనే కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు కుటుంబీకులు తెలిపారు. గడిచిన వారం రోజుల్లో వీధి కుక్కలు ఐదుగురిపై దాడి చేశాయని ప్రజలు పేర్కొంటున్నారు. కుక్కలనుచూసి విద్యార్థులు భయపడుతున్నారని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బారి నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

మంచిర్యాలక్రైం,సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు రైల్వే హెడకానిస్టేబుల్ బి. సత్యనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం పెద్దంపేట్, మంచిర్యాల మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి సుమారు 45 ఏళ్లు ఉన్న వ్యక్తి రైలు కిందపడడంతో మృతి చెందాడన్నారు. మృత దేహాన్ని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో భద్ర పరిచారు. పూర్తి వివరాల కోసం 9701112343 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

ఉరి వేసుకొని మహిళ..

రెబ్బెన, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రెబ్బెన మండలం రాంపూర్ గ్రామానికి చెందిన రాణి(34) శుక్రవారం తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు రెబ్బెన ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. కైరిగాం గ్రామానికి చెందిన భాగ్య తన కూతురు రాణిని రాంపూర్‌కు చెందిన ప్రశాంత్‌కు ఇచ్చి నాలుగు సంవత్సరాల క్రితం వివాహం చేసింది. ఇటీవల తన కూతురును తీసుకరావటానికి రాంపూర్ వెళ్లగా అల్లుడు పంపించలేదు. శుక్రవారం మధ్యాహ్నం భాగ్యకు ఫోన్ చేసి మీ కూతురు ఉరివేసుకొని చనిపోయిందని తెలిపాడు. భాగ్యతో పాటు బంధువులు అక్కడికి పోయి చూడగా రాణి మృతదేహాన్ని ముందు గదిలో పెట్టి ఉండంతో అల్లుడిపై అనుమానం ఉన్నట్లు భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గాయపడిన వ్యక్తికి ఆర్థిక సహాయం

రెబ్బెన, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): రెబ్బెనకు చెందిన శ్రీకాంత్ ఇటీవల ప్రమాదంతో ఎడమ చేయి కోల్పోవడంతో ఆపరేషన్ నిమిత్తం శ్రీ సేవాలాల్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు శుక్రవారం రూ20వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో శ్రీ సేవాలాల్ ట్రస్టు సభ్యులు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

ఏడు సహకార సంఘాల పాలకవర్గాల పదవీకాలం పొడిగింపు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 12 సహకార సంఘాల లో ఏడు సంఘాల పాలకవర్గాల పదవీకాలాన్ని పొడగిస్తూ రాష్ట్ర సహకార శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆగస్టు 14వ తేదీతో పీఏసీఎస్‌ల గడువు ముగియగా రైతులకు సేవలందిస్తూ మెరుగ్గా ఉన్న సంఘాల పదవీ కాలాన్ని మాత్రమే పొడిగించి మిగిలిన సంఘాలను పెండింగ్‌లో పెట్టింది. 2020లో ఎన్నికలు జరగడంతో పాలకవర్గాలు ఏర్పాటయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 14న పదవీకాలం ముగిసింది. అప్పట్లో ఎన్నికలు నిర్వహించే వీలు లేకపోవడంతో ఆరు నెలలు పొడిగించారు. అదీ ఆగస్టు14న ముగిసిపోవడంతో మరో ఆరు నెలలు పెంచుతున్నట్లు ప్రకటించినా సంఘాల పనితీరును తెలియజేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఉత్కంఠ నెలకొంది. చివరికి పనితీరు మెరుగ్గా ఉన్న సొసైటీల పదవీకాలాన్ని పొడిగిం చి మిగిలిన సంఘాల పాలక వర్గాలను పెండింగ్‌లో పెట్టింది. ఆడిట్ అభ్యంతరాలు ఉన్నవి, అక్రమాలు చోటు చేసుకున్న సంఘాల పాలకవర్గాలను పెండింగ్‌లో ఉంచినట్లు తెలుస్తోంది. అయా సంఘాల పనితీరును క్షేత్రస్థాయిలో మరోసారి పరిశీలించి పొడిగించే వీలుందనే అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. సిర్పూర్(యూ)లోని బుర్నూర్, జైనూరు, కెరమెరి, కాగజ్‌నగర్, కౌటాల మండలంలోని గురుడుపేట, సిర్పూర్(టి), దహెగాం సంఘాలకు పొడిగించారు. ఆసిఫాబాద్, వాంకిడి, రెబ్బెన, తిర్యాణి, బెజ్జూరు సంఘాలను ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది.



ఆసిఫాబాద్ సహకార సంఘం కార్యాలయం

విద్యార్థుల భవితను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు

ఆసిఫాబాద్‌రూరల్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల భవితను తీర్చిదిద్దేది, సమాజాన్ని సన్మార్గంలో దిక్సూచిలా నడిపించేది ఉపాధ్యాయుడేనని విశ్రాంత ఉద్యో గుల సంఘం జిల్లా అధ్యక్షుడు కర్లాగౌడ్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకుని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో శుక్రవారం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే నిర్మాణమవుతుందని, నిర్మించేది ఉపాధ్యాయుడేనని సమాజంలో కనిపించే ప్రతి సమస్యపై ఉపాధ్యాయులే స్పందిస్తేనే పరిష్కారమవుతాయని అన్నారు. గురువులు నేర్పిన విద్యతోనే తాము ఈ స్థాయికి చేరామని అన్నారు. అనంతరం అధ్యాపకులు సునీల్‌కుమార్, తుకారాం, సంతోషిణి, వినేష్‌లను సన్మానించారు. కార్యక్రమంలో యూనిట్ అధ్యక్షుడు రమేష్, సభ్యులు లింగయ్య, మధుసూదన్‌గౌడ్, గౌరక్క, పద్మ, వరలక్ష్మి, రామారావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, శంకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

బెజ్జూరు, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే విద్యాలయంలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఉపా ధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు పాఠాలు బోధించారు.

జైనూర్, (ఆంధ్రజ్యోతి): మండల వ్యాప్తంగా ఎంపీపీఎస్, యూపీఎస్, ఆశ్రమోన్నత పాఠశాలల్లో శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. బాలిక ఆశ్రమోన్నత పాఠశాలలో హెచ్ఎం పార్వతీబాయి, ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. అనంతరం పాఠశాలలో ఉత్తమ ఫలితాలు, వందశాతం మార్కులు సాధించిన విద్యార్థులకు హెచ్ఎం ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో జాదవ్ మధుకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రెబ్బెన గోలేటి టౌన్ షిప్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు అన్నం రమేష్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పశువులను తరలిస్తున్న వాహనాలు స్వాధీనం

చింతలమానేపల్లి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గూడెం చెక్ పోస్టు మీదుగా అక్రమంగా పశువులను తరలిస్తున్న మూడు బొలేరో వాహనాలను చింతల మానేపల్లి పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఎస్సై నరేష్ మాట్లాడుతూ గూడెం గ్రామ సమీపంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో మూడు బొలేరో వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న ఆవులను పట్టుకున్నామని చెప్పారు. వీటిని మహారాష్ట్ర నుంచి జగిత్యాలకు ఎలాంటి అనుమతులు లేకుండా పశువులను అక్రమంగా తరలిస్తున్నారని అన్నారు. ఈ మేరకు ఆదే బాపురావు, షాయిక్ ఆసీం, ముక్తార్ బేగ్, నక్క శంకర్, షకీల్ అనే ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మూడు వాహనాల్లో 43 పశువులు ఉండగా అందులో 9 ఆవులు మృతి చెందాయని అన్నారు. వెటర్నరీ డాక్టర్‌తో పంచనామా నిర్వహించి కళేబరాలను ఖననం కోసం చింతలమానేపల్లి పంచాయతీకి అప్పగించామని చెప్పారు. అక్రమంగా పశువులను రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. గ్రామస్థులు సైతం పశువులు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పాటుపడాలని ఎస్సై నరేష్ సూచించారు.

పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి


ఎమ్మెల్సీ దండే విఠల్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

కాగజ్‌నగర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మికులు తమ పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ తమకు వేతనాలు, పెండింగ్‌లో ఉన్న ఈఎస్ఐ, పీఎఫ్ బకాయిలు వెంటనే చెల్లింపులు చేయాలని కోరారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో సీతారాం

తిర్యాణి, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించాలని డీఎంహెచ్‌వో సీతారాం అన్నారు. తిర్యాణి మండలంలోని కన్నెపల్లి, తలండి, చింతపల్లి గ్రామాల్లో శుక్రవారంనిర్వహించిన వైద్య శిబిరాలను సందర్శించి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ వర్షాకాలం అయినందున ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. అంటువ్యాధుల నియంత్రణలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వైద్య శిబిరంలో డాక్టర్ పల్లవీ, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ అక్షిత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రియుడితో కలిసి..భర్తను చంపి..

» వివాహేతర సంబంధంతో ఒకరి హత్య..? » మూడు నెలల క్రితం ఘటన

హాజీపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడనే కారణంతో ప్రియుడితో కలిసి ఓ వివాహిత తన భర్తను అంతమొందించింది. మృతదేహాన్ని ఇద్దరూ కలిసి పాతిపెట్టి ఏమీ తెలియనట్టు వారి స్వస్థలం అయిన ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లారు. మృతుడి సోదరుడికి అనుమానం రావడంతో ఆ యన ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన ఛత్తీస్‌గఢ్ పోలీసులు అసలు విషయాన్ని రాబట్టారు. ప్రియుడితో కలిసి భర్త ను తానే చంపినట్లు ఒప్పుకోవడంతో అక్కడి పోలీసు లు, మృతుడి కుటుంబ సభ్యులు మంచిర్యాల జిల్లా హాజీపూర్‌కు శుక్రవారం వచ్చి గాలింపు చర్యలు చేపట్టారు.

హాజీపూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కేసీజీ జిల్లా కాటంగి గ్రామానికి చెందిన ధనావ్‌పటేల్(38)తన భార్య దూలేశ్వరిపటేల్ తమ పిల్లలతో కలిసి ఉంటూ మంచిర్యాల మెడికల్ కాలేజీలో రెండు సంవత్సరాల నుంచి కూలి పని చేస్తున్నాడు. అక్కడే సబ్ కాంట్రాక్టర్ అయిన ఛత్తీస్‌గఢ్‌కు చెందిన దులేష్ చౌదరి ఆ క్యాంప్‌లోని రేకులషెడ్డులో పక్కపక్కనే నివాసం ఉంటున్నాడు. ఈ క్రమంలో తన భార్యతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడనే కోపంతో దూలేష్‌చౌదరిపై ధనావ్‌పటేల్ జూన్ 16వ తేదీన రాత్రి దాడికి పాల్పడ్డాడు. అదే రోజు రాత్రి దులేష్ చౌదరి హాజీపూర్ స్టేషన్‌లో ధనావ్‌పటేల్‌పై ఫిర్యాదు చేశాడు. ఆ రోజు నుంచి ధనావ్‌పటేల్ కనపడకుండా పోయాడు. రెండు రోజుల అనంతరం ధనావ్‌పటేల్ భార్య దూలేశ్వరి తన ప్రియుడు దులేష్ చౌదరితో కలిసి స్వస్థలమైన ఛత్తీస్‌గఢ్‌కు వెళ్లిపోయింది. తన వదిన ఇంటికి వచ్చి రోజులు గడుస్తున్నా అన్నయ్య కనిపించకపోవడంతో ధనావ్‌పటేల్ తమ్ముడు సేవారాంపటేల్ ఛత్తీస్‌గఢ్‌లోని దండాయి పోలీసు స్టేషన్ లో ఆగస్టు 3న ఫిర్యాదు చేశారు. అక్కడి పోలీసు లు తమదైన శైలిలో దూలేశ్వరిని విచారించగా దులేష్ చౌదరితో కలిసి గుడిపేట మెడికల్ కాలేజీలో తన భర్తను హత్య చేసి సమీప అటవీ ప్రాంతంలో పాతిపెట్టినట్లు తెలిపింది. దీంతో అక్కడి పోలీసులు మూడు వాహనాలతో నిందితులతో పాటు వారి కుటుంబ సభ్యులను తీసుకొని శుక్రవారం హాజీపూర్ పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. హాజీపూర్ పోలీ సులతో కలిసి అటవీ ప్రాంతంలో సుమారు 5గంటల పాటు వెతకగా ఎక్కడా ఆచూకీ లభించలేదు. ఎక్స్‌కావేటర్‌తో తవ్వించినా గాని పాతిపెట్టిన ఆనవాళ్లు దొరకలేదు. దీంతో విసుగు చెందిన పోలీసులు మరో సారి నిందితులను ప్రశ్నించగా తమకేమీ గుర్తు లేదని బుకాయించడంతో ఇరు రాష్ట్రాల పోలీసులు అవాక్కయ్యారు. ప్రస్తుతం నిందితులను హాజీపూర్ పోలీసు స్టేషన్‌కు తరలించి విచా రిస్తున్నారు. వారు సరైన సమాధానం చెబితేనే మృతదేహం ఆచూకీ దొరుకుతుందని పోలీసులు తెలిపారు. శనివారం మరోసారి గాలింపు చేపడుతామని పోలీసులు తెలిపారు.


గుడిపేట శివారు అటవీ ప్రాంతంలో తవ్వకాలు జరుపుతున్న హాజీపూర్ పోలీసులు (ఇన్‌సెట్‌లో ధనావ్‌పటేల్(ఫైల్))



బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలి

కాసిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): కార్మికులు సమష్టిగా పని చేసి నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించాలని మందమర్రి జీఎం రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం కాసిపేట 1వ గనిలో ఆయన పర్యటించారు. ఆయన మాట్లాడారు. ప్రతి కార్మికుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ బొగ్గును ఉత్పత్తి చేయాలన్నారు. గైర్హాజరు శాతాన్ని తగ్గించి ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే సంస్థ నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువు అవుతుందన్నారు. మొదటిసారిగా కాసిపేట గనికి వచ్చిన జీఎంను సన్మానించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, టీబీజీకేఎస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీగా సుదర్శన్

మందమర్రిటౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): జాతీయ సంఘం హెచ్ఎంఎస్ యూ నియన్ డిప్యూటి జనరల్ సెక్రెటరీగా మందమర్రికి చెందిన వెల్ది సుదర్శన్ నియమితు లయ్యారు. ఆయనను నియమిస్తూ యూనియన్ అధ్యక్షుడు రియాజ్ అహ్మద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి పాటుపడుతానని తెలిపారు.

కార్మికుల హక్కుల కోసం పోరాటం


మందమర్రిలో కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

మందమర్రిటౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో కార్మికుల హక్కుల సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహానేత దివంగత కొమురయ్య అని ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఏరియా కార్యదర్శి భీమనాధుని సుదర్శన్ అన్నారు. ఏరియాలోని అన్ని గనులు, డిపార్టుమెంట్లపై కొమురయ్య వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం ఆ యన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో కొమురయ్య పేరు సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గదన్నారు. 1940లో కొత్తగూడెంలో టన్నర్‌గా సింగరేణిలో చేరి యాజమాన్యం అనుసరించే కార్మికవ్యతిరేక విధానాలకు నిరసనగా అనేక పోరాటాలు చేశారన్నారు. యూనియన్ అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేశారని, వేజ్‌బోర్డు సభ్యుడిగా కార్మికులకు హక్కులు సాధించిపెట్టిన మహానాయకుడు కొమురయ్య అన్నారు. కార్మికులకు పింఛన్ రావడానికి ఎంతో కృషి చేశారన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోంశెట్టి రాజేశం, పెద్దపల్లి బానయ్య, ఎగ్గేటి రాజేశ్వర్‌రావు, రమణ, ప్రభాకర్, కుమారస్వామి, రాజేశం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రీరాంపూర్, (ఆంధ్రజ్యోతి): సింగరేణి కార్మికులకు పెన్షన్ మంజూరు చేయించిన ఘనత యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి మనుబోతుల కొమురయ్యకు దక్కుతుందని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీసైదా అన్నారు. కొమురయ్య వర్ధంతిని శ్రీరాంపూర్‌లోని అన్ని గనులు, విభాగాలపై శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జీఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, అడ్డు శ్రీనివాస్, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, అన్ని ఏరియా పిట్ కార్యదర్శులు పాల్గొన్నారు.

రెబ్బెన, (ఆంధ్రజ్యోతి): కార్మిక పక్షాన పోరాడిన కొమురయ్య వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైరిగూడలో ఓసీపీ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఖైరిగూడ ఓసీపీ పిట్ సెక్రటరి మారం శ్రీనివాస్, బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు మొగిలి, ఏఐటీయూసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కామ్రేడ్ ఆనంద్, కె.కిరణ్, ఐఎన్‌టీయూసీ పిట్ కార్యదర్శి సిరిలేతో పాటు తదితరులు పాల్గొన్నారు.

అది రోడ్డా..బురదకుంటా..

బెజ్జూరు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి):: సాధారణంగా రోడ్డంటే గుంతలు, స్పీడ్ బ్రేకర్లు ఉంటాయి. మరీ అధ్వానంగా ఉంటే అడుగుకో గుంత, గజానికో గొయ్యితో కనబడుతాయి. కానీ మండలంలోని సోమిని నుంచి గెర్రెగూడ గ్రామానికి వెళ్లే రోడ్డు సుమారు కిలోమీటరున్నర మేర పూర్తిగా బురదకుంటలా మారడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వాహనంతో వెళ్తే రోడ్డు దాటి బయటకు వస్తుందో? రాదో? చెప్పలేం. మరి కాలినడకన వెళ్దాం అంటే అడుగు తీసి అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు.


అధ్వానంగా మారిన గెర్రెగూడ రోడ్డు

అధిక ధర పలికిన గణనాథుడి లడ్డూ..


గణపతి లడ్డూతో పుట్ట శేఖర్

కాసిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముత్యంపల్లి శ్రీ శివసాయి గణేష్ మండలి గణనాథుని లడ్డూ ధర వేలం పాటలో అత్యధికంగా పలికింది. శుక్రవారం నిర్వహించిన వేలం పాటలో ముత్యంపల్లి గ్రామానికి చెందిన పుట్ట శేఖర్ రూ. 1,01,116కు లడ్డును దక్కించుకున్నాడు.

కేకే 5 గనిపై వేలం పాట..

మందమర్రిటౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మందమర్రి ఏరియాలోని కేకే 5 గనిపై ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద శుక్రవారం గణపతి లడ్డు వేలం పాటను నిర్వహించారు. ఫ్యాన్ ఆపరేటర్ సీరం శ్రీనివాస్ లడ్డును రూ. 16 వేలకు దక్కించుకున్నాడు. లడ్డును గని మేనేజర్ శంభునాథ్ పాండే అందజేశారు. మేనేజర్ మాట్లాడుతూ గనిపై గణనాథుని నవరాత్రులనుఘనంగా నిర్వహించామన్నారు. ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు మంచి సహకారం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో గని రక్షణాధికారి రవికుమార్, సంక్షేమాధికారి రవళి, గుర్తింపు సంఘం నాయకులు కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్, ఐఎన్‌టీయూసీ నాయకులు రాంశెట్టి నరేందర్ పాల్గొన్నారు.

వేమనపల్లి : నీల్వాయి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర శివాయలంలో ఏర్పాటు చేసిన గణనాథుని లడ్డుకు శుక్రవారం వేలం పాట నిర్వహించారు. వేలం పటలో కామెర చంద్రమౌళి లడ్డును రూ. 12,116కు దక్కించుకున్నారు. అలాగే కళశంను రెబ్బన సంతోష్‌కుమార్ రూ. 1516కు, స్వామి వారి పట్టు వస్త్రాలను కామెర చంద్రమౌళి రూ. 2016కు దక్కించుకున్నారు.

రోడ్డు పనులను చేపట్టాలని నిరసన


దేవాపూర్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న స్థానికులు

కాసిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : దేవాపూర్ దళితవాడలో రోడ్డు నిర్మాణ పనులను చేపట్టి రహదారి సౌకర్యం మెరుగు పర్చాలని కోరుతూ శుక్రవారం మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దండోరా మండల అధ్యక్షుడు అట్కపురం రమేష్ మాట్లాడుతూ దశాబ్దాలు గడుస్తున్న దళిత వాడలపై వివక్ష వీడడం లేదన్నారు. వర్షం కురిస్తే రోడ్లపై చేరిన వరద నీరు ఇళ్లలోకి వస్తుందన్నారు. సరైన రోడ్డు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న వర్షానికే రోడ్డంతా బురదమయంగా మారుతుందని, కాలినడకన వెళ్లడం కూడా కష్టంగా ఉంటుదన్నారు. వెంటనే అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సయ్య, మల్లేష్, మురళీ, చొప్పదండి వెంకటేష్, సాయివంశీ, సుదర్శన్, రాజేశ్వరి, నాగమ్మ, భూలక్ష్మీ పాల్గొన్నారు.

ప్రవాస భారతీయుల పనితీరు భేష్



దుబాయ్‌లో ప్రవాస భారతీయులతో మంత్రి దంపతులు

మందమర్రిటౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : దుబాయ్‌లో ప్రవాస భారతీయులు కీలకంగా పనిచేస్తున్నారని రాష్ట్ర ఉపాధి కల్పన, కార్మిక, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి తెలిపారు. రెండు రోజులుగా దుబాయ్‌లో పర్యటించారు. శుక్రవారం దుబాయ్‌లో ఆయనను తెలుగు వారు కలిశారు. మంత్రి మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో దేశ ప్రజలు విస్తృతంగా ఉపాధి పొందుతున్నారన్నారు. గల్ఫ్ దేశంల మృతిచెందేవారి కుటుంబాలకు ప్రభుత్వం రూ. 5 లక్షలు ఇస్తుందన్నారు.

దుబాయ్‌లో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న సిబా దుబాయ్ 2025 సౌత్ పవర్ లిస్ట్ వంద కార్యక్రమంలో మంత్రి వివేక్‌వెంకటస్వామి సతీమణి సరోజకు చోటు దక్కింది. వ్యాపార రంగంలో రాణిస్తున్నందుకు ఆమెకు దుబాయ్‌లో గుర్తింపు లభించింది.

అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలి

బెల్లంపల్లి, సెప్టెంబరు5 (ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మనెంట్ చేయాలని పీడీఎస్‌యు జిల్లా అధ్యక్షులు రెడ్డి చరణ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని సివిల్ కార్యాలయంలో చలో హైదరాబాద్ పోస్టర్లను విడుదల చేసి మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటీకరణ చేస్తున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులపై ప్రభుత్వం చిన్నచూపు చూడడం సరైందికాదన్నారు. 15ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించకపోవడం ఎంత వరకు సమంజసమన్నారు. వివిధ సంస్థల్లో పని చేస్తున్నటువంటి కాంట్రాక్టు కార్మికులకు హైపవర్‌కమిటీ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పని స్థలాల్లో రక్షణ కల్పించాలని, 8గంటల పని దినాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై ఈ నెల 7న హైదరాబాద్‌లో సదస్సు నిర్వహిస్తున్నామని పెద్ద ఎత్తున కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కమిటీ సభ్యులు సురేశ్, వెంకటేశ్, వరుణ్, రాజేశ్, లచ్చక్క, క్రిష్ణవేణీలు పాల్గొన్నారు.

చీకట్లోనే నిమజ్జనాలు

మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

హాజీపూర్, సెప్టెంబరు5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎల్లంపల్లి బ్యాక్ వాటర్‌లో చిన్న వినాయకుని నిమజ్జనానికి ఏర్పాట్లు చేశారు. కాని ఇక్కడ మున్సిపల్ అధికారులు ఎలాంటి రక్షణ చర్యలు లేకుండా కనీసం గజ ఈతగాళ్లను ఉంచకుండా, విద్యుత్ వెలుగులు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేశారు. దీంతో వినాయకుని నిమజ్జనానికి వచ్చే భక్తులు తమ సెల్ ఫోన్‌లైట్లు పెట్టుకుంటూ విగ్రహాలను నిమజ్జనం చేశారు. స్థానిక పోలీసులు మున్సిపల్ అధికారులకు ఇక్కడి సమస్యలు విన్నవించినగాని కనీసం పట్టించుకోకపోవడంతో వినాయక నిమజ్జనం సందర్భంగా ఇబ్బందులు తలెత్తాయి. విద్యుత్‌లైట్లు ఏర్పాటు చేయకపోవడం పై భక్తులు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

వేగంగా పరిహారం

- వన్యప్రాణుల దాడిలో వ్యక్తి మృతి చెందితే రూ. 10 లక్షలు
- పశువుకు రూ. 50 వేలు, పంట నష్టం ఎకరానికి రూ. 7500లు
- నేరుగా బాధితుల ఖాతాల్లోకి నగదు


బెల్లంపల్లి అటవీ డివిజన్‌లో లేగదూడ మృతదేహాన్ని పరిశీలిస్తున్న అటవీ శాఖ అధికారులు (ఫైల్)

చెన్నూరు/కాసిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మహారాష్ట్ర నుంచి ఆసిఫాబాద్ కొమురంభీం జిల్లా దాటి మంచిర్యాల జిల్లాలోకి పులుల వలసలు ఇటీవల కాలంలో పెరిగిపోయాయి. గడిచిన రెండేళ్లలో నాలుగు పులులు వలస వచ్చాయి. తిప్పేశ్వర్ తాడోబా టైగర్ రిజర్వు పులుల అభయారణ్యం నుంచి వలస వస్తున్నాయి. బఫర్ ప్రాంతాల్లో సంచరిస్తున్న పులులు, రైతులు, పశువులపై దాడులకు పాల్పడుతున్నాయి. అటవీ ప్రాంతాల్లో నీటి వనరులు తగ్గినప్పుడు వన్య ప్రాణు లు కూడా గ్రామాల్లోకి వస్తున్నాయి. ఇవి పశువులు, పశువుల కాపర్లపై దాడులకు తెగబడుతున్నాయి. వాటి దాడుల్లో పశువులతో పాటు మనుషుల ప్రాణాల పోయిన సందర్భాలున్నాయి.

అడవి పందులు పంటలకు నష్టం చేకూరుస్తున్నాయి. నష్టపోయిన వారికి పరిహారం అందజేసి ప్రభుత్వం ఆదుకుంటోంది. గతంలో పరిహారం మంజూరు కోసం రోజుల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. ప్రస్తుతం వారం రోజుల్లోనే పరిహారం అందేలా చర్యలు చేపడుతున్నారు. బాదితుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్నారు. బాధితులకు రోజుల వ్యవధిలోనే పరిహారం అందజేస్తుండటం పట్ల హర్షం వ్యక్తమవుతోంది. వన్యప్రాణుల దాడిలో వ్యక్తి మృతి చెందితే తక్షణ సాయం కింద రూ. పదివేలు, పరిహారంగా రూ. 10 లక్షలు, పశువులకు రూ. 50వేలు, పంట నష్టం జరిగితే ఎకరానికి రూ. 7500లు అందజేస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న వారం రోజు ల్లోనే బాధితుల ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తామని అధికారులు పేర్కొన్నారు.

అటవీ జంతువుల బారిన పడి గాయడిన రైతులు సైతం పరిహారం పొందవచ్చు. గాయడిన వారికి వైద్య ఖర్చుల కిందా లక్ష రూపాయలు చెల్లిస్తారు. అడవి జం తువుల దాడిలో రైతు మృతి చెందితే రూ.10 లక్షల పరిహారాన్ని బాధిత కుటుంబం ఖాతాలో జమ చేస్తారు.

జంతువుల దాడిలో గాయపడి మరణించినట్లు పోలీస్‌స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు కావాలి. పోస్టు మార్టం నివేదికను అటవీశాఖ అధికారులకు అందించి పరిహారం పొందవచ్చు.

ఇలా చేయాలి..

- వన్యప్రాణుల దాడిలో మనుషులు, పశువులు గాయపడినా... మృతి చెందిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమా చారం ఇవ్వాలి. వారు ఘటన స్థలికి చేరు కొని పంచనామా నిర్వహిస్తారు.
- వ్యక్తి వివరాలు, డాక్టరు ధ్రువీకరణ పత్రం, నామిని బ్యాంకు ఖాతా, డెత్ సర్టిఫికెట్, డిపెండెంట్ సర్టిఫికెట్ తదితర సమాచారాన్ని మీ సేవా కేంద్రంలో నమోదు చేయించాలి.
- పంట నష్టం జరిగనప్పుడు స్థానిక వ్యవసాయ, పంచాయతీ కార్యదర్శిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లి చూయించాలి. పంట నష్టం అంచనాలు తయారు చేసి అధికారులకు అందజేయాలి.
- అటవీజంతువులు పంటకు నష్టం చేస్తే ఎకరాకు రూ. 7500లు అందజేస్తారు.
- అడవి జంతువులు పెంపుడు పశువులను చంపితే కూడా పరిహారం పొందవచ్చు.
- అడవి జంతువుల దాడిలో మృతి చెందిన గొర్రెలు, మేకలు, పశువులను వెంటనే పూడ్చి వేయకుండా అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలి.
- మృతి చెందిన పశువులకు పశు వైద్యుడితో పంచనామా నిర్వహించి నష్టం విలువ అంచనా వేసి అటవీ శాఖ అధికారులకు ఫోటోలతో సహా అందజేయాలి.

దరఖాస్తు చేసిన వెంటనే పరిహారం అందజేస్తాం: శివ్‌ఆశీష్‌సింగ్, డీఎఫ్‌వో మంచిర్యాల

వన్యప్రాణులను వేటాడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పెద్దపులులు, ఇతర వన్యప్రాణుల దాడిలో మనుషులు, పశువులు మృత్యువాత పడితే రైతులు నష్టపోకుండా ప్రభుత్వం పరిహారం అందజేస్తోంది. గతం కంటే పరిహారాన్ని ప్రభుత్వం రెట్టిం పు చేసింది. దీనిపై జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం. మనుషులు, పశువులుగా యపడితే, మృతి చెందితే అటవీశాఖ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలి. విచారణ జరిపి తక్షణ సాయంగా రూ. పది వేలు అందజేస్తాం. పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంటే జాప్యం లేకుండా వారి ఖాతాల్లో నగదు జమ చేస్తాం. వ్యక్తి మృతి చెందితే రూ. 10 లక్షలు, పశువులకు రూ. 50వేలు, పంట నష్టం జరిగితే ఎకరానికి రూ. 7500లు అందజేస్తాం.

నష్టపరిహారం వెంటనే అందించాలి

కర్సెంగ అచ్యుతరావు, గోండుగూడ, బాధిత రైతు



గత నెలలో నా లేగదూడ పులి దాడిలో మృతి చెందింది. అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి నష్టపరిహారాన్ని అందించారు. ఎంతో ఇష్టంగా పెంచు కున్న లేగదూడ పులి దాడిలో మృతిచెందడం బాధగా ఉన్నప్పటికీ అటవీ అధికారులు అధికారులు త్వరగా స్పందించి నష్టపరిహారం అందించారు.

ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి


మేదరిపేటలో వినాయకుడికి పూజలు చేస్తున్న తిరుపతి

దండేపల్లి సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని వినాయ కుడిని కోరుకున్నట్లు రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్లు కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాలో భాగంగా శుక్రవారం మండలంలోని మేదరిపేట ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడిని దర్శించుకుని పూజలు చేశారు. ప్రతియేట ఆర్యవైశ్యులందరు కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో పూజలు చేయడం సంతోషమన్నారు. అనంతరం సంఘం నాయకులు చైర్మన్‌ను శాలువతో ఘనంగా సత్కరించారు. మేదరి పేటలో ఆర్యవైశ్య సంఘం వినాయక మండపం వద్ద గణేష్ నవరాత్రుల ముగింపు సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు 108 రకాల ప్రసాదాలతో గణ నాథుడికి నైవేద్యం సమర్పించారు.

సంక్షిప్త సమాచారం

కాసిపేట : బొగ్గు గని కార్మికులకు పింఛన్ విధానం అమల్లోకి తెచ్చి కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన మనుబోతులు కొమురయ్య 29వ వర్ధంతిని సోమగూడెంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఏఐటీ యూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు కొండపల్లి నర్సయ్య, కృష్ణమాచారి, సాగర్, రత్నం రాజలింగు, అంజద్‌ఖాన్,నర్సిరెడ్డి, నవీన్, లక్ష్మీనారా యణ, రాజేందర్ పాల్గొన్నారు.

బెల్లంపల్లి: మహ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని బస్టాండ్ వద్ద అన్నదానం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏసీపీ హాజరయ్యారు.

తాండూర్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం బోయపల్లి గ్రామంలో పదవీ విరమణ ఉపాధ్యాయుడు మాసాడి శ్రీరాములుశ్రీదేవి దంపతులను పూర్వ విద్యార్థులు, గ్రామస్థులు ఘనంగా శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆంజనేయస్వామి ఆలయ చైర్మన్ తిరుపతి, మాసాడి తిరుపతి, వేణు, ఎస్ఐ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

జైపూర్ : మండలంలోని ఇందారం గోదా వరి నది వద్ద గణేష్ నిమజ్జనానికి పంచాయతీరాజ్, పోలీసు, వైద్య శాఖల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీవో శ్రీపతి బాపురావులు పేర్కొన్నారు. శుక్రవారం ఇందారం గోదావరి వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఏసీపీ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసు సిబ్బందిని నియమించారన్నారు. డీఎంహెచ్‌వో అనిత, సీఐ వేణుచందర్, ఎస్ఐలు శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మంచిర్యాల కలెక్టరేట్ : హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల స్థితిగతులపై ఈ నెల 7న జరగనున్న సదస్సు పోస్టర్లను శుక్రవారం జిల్లా కేంద్రంలోని మార్క్స్‌భవన్‌లో ఐఎఫ్‌టీయూ నాయకులు విడుదల చేశారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మానందం మాట్లాడుతూ ప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికులతో వెట్టి చాకిరీ చేయించుకుంటుందన్నారు

గంగమ్మ ఒడికి.. బొజ్జ గణపయ్య

(5వ పేజీ తరువాయి)

శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం గోదావరి నదిలో గణనాథులను నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కాసిపేట : తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న గణపతి ఉత్సవాలు శుక్రవారం ముగిశాయి. సోమగూడెం,దుబ్బగూడెం, కాసిపేట, ముత్యంపల్లి, దేవాపూర్, మల్కేపల్లి, ధర్మారావుపేట గ్రామాల్లో గణేష్‌నిమజ్జనం ప్రశాంతంగా ముగిసింది. గణనాథుని శోభా యాత్రను ఆట పాటలతో నిర్వహించి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. కాసిపేట, దేవాపూర్ పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

భీమారం : మండలంలో వినాయక నిమజ్జన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలో బస్టాండ్ మీదుగా శోభాయాత్ర కొనసాగింది. వినాయక మండపాల వద్ద లడ్డు వేలం పాటలను నిర్వహించారు. భీమారం ఎస్ఐ శ్వేత ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

బెల్లంపల్లి: పట్టణంతోపాటు మండలంలో శుక్రవారం వినాయక విగ్రహాలకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి నిమజ్జనం చేశారు. పురవీధుల్లో శోభయాత్ర నిర్వహించారు. భక్తులు శోభయాత్రలో నృత్యాలు చేశారు. అనంతరం విగ్రహాలను పోచమ్మ చెరువు వద్దకు తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ లోని పోలీసులతో పాటు ఏఆర్ సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

మందమర్రిటౌన్ : పట్టణంలో శుక్రవారం నిమజ్జనం సందర్భంగా గణనాధుల శోభాయాత్రను భక్తులు ఘనంగా నిర్వహించారు. గణనాథులకు ఉద్వాసన పూజలు నిర్వహించారు. హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రహదారి వద్ద వేదికను ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఆయన సతీమణి నల్లాల భాగ్యలక్ష్మీ శోభాయాత్రలో పాల్గొన్నారు. మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి వినాయకునికి కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. గణనాథులను మండపాల నిర్వహకులు నిమజ్జనం చేశారు. సీఐ శశిధర్, ఎస్ఐ రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు సూరిబాబు, సుదర్శన్ పాల్గొన్నారు.

కన్నెపల్లి : మండపాల్లో ప్రతిష్ఠించిన గణనాథులకు ఉద్వాసన పూజలు చేసి గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఎస్ఐ భాస్కర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

లక్షెట్టిపేట: పట్టణంలో వినాయకుడి నిమజ్జన వేడుకలు శోభాయమానంగా జరిగాయి. భక్తిశ్రద్ధలతో గణనాథులను ఊరేగించి నిమజ్జనం చేశారు.

జైపూర్ : మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. వినాయక విగ్రహాలతో గ్రామాల్లో శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం ఇందారం గోదావరి నదిలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రామకృష్ణాపూర్: పట్టణంలోని కొలువుదీరిన గణనాథులను శుక్రవారం నిమజ్జనానికి తరలించారు. ఆటపాటలతో ఉత్సాహంగా సాగారు. శోభాయాత్రలో బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, మందమర్రి సీఐ శశిధర్‌రెడ్డి పాల్గొన్నారు.


నస్పూర్‌లోని టీఎన్‌జీవోఎస్ కాలనీలో గణేష్ శోభాయాత్ర..


దండేపల్లిలో శోభాయాత్రలో చిన్నారులు


మందమర్రిలో గణనాథుడి శోభాయాత్రలో భక్తులు ..


కన్నెపల్లి మండలంలో శోభాయాత్రగా వెళ్తున్న భక్తులు


లక్షెట్టిపేటలో మంగళహారతులతో మహిళలు

గణనాథుడికి ఉద్వాసన పూజలు

మందమర్రిటౌన్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మున్సి పల్ కార్యాలయంలో శుక్రవారం గణనాధుని నిమజ్జనం సందర్భంగా గణనాథుడికి ఉద్వాసన పూజలను మున్సిపల్ కమిషనర్ రాజలింగు దంప తులు ఘనంగా నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అనంతరం విగ్రహాన్ని మంచిర్యాలలోని గోదావరి నదికి తరలించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మందమర్రిలో గణనాథుడిని నిమజ్జనానికి తీసుకువెళ్తున్న మున్సిపల్ కమిషనర్ రాజలింగు దంపతులు

ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

చెన్నూరు, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీఎస్టీ స్లాబులు తగ్గించినందుకు గాను మండలంలోని కిష్టంపేట గ్రామంలో బీజేపీ నాయకులు శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రధాని మోదీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర రాజశేఖర్‌గౌడ్, నాయకులు రాపర్తి వెంకన్న, శివకృష్ణ, తిరుపతి, మల్లారెడ్డి, నరేష్, సమ్మయ్య , నారాయణ, రాకేష్ పాల్గొన్నారు.

మందమర్రిటౌన్ : జీఎస్టీ సంస్కరణలు తీసుకువచ్చిన సందర్భంగా పట్టణంలో శుక్రవారం బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బీజేపీ పట్టణాధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి పనిచే స్తున్న ఏకైక నాయకుడు మోదీ అన్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత ప్రధాని మోదీదేనని పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు డీవీ దీక్షితులు, రాజేశం, శ్రీనివాస్, సత్యం బాబు, మహేష్ పాల్గొన్నారు.

తాండూర్ : దేశంలో జీఎస్టీపై సంస్కరణలు తీసుకువచ్చిన సందర్భం గా శుక్రవారం తాండూర్ ఐబీలో బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి పుట్ట కుమార్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల సంక్షేమానికి ప్రధాని మోదీ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రామగౌని మహీధర్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు, నాయకులు శేషగిరి, తిరుపతి, మల్లేష్, శీతల్, చిరంజీవి, విజయ్‌కుమార్, చందు పాల్గొన్నారు.



కిష్టంపేటలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు





ఇందారం గోదావరి నదిలో

గూడెంలో వినాయకుడిని క్రేన్ సహాయంతో నిమజ్జనం చేస్తున్న భక్తులు

గంగమ్మ ఒడికి.. బొజ్జ గణపయ్య



బుజ్జి గణపయ్యలతో చిన్నారులు

- గూడెం గోదావరి నదిలో వినాయకుల నిమజ్జనం
- గ్రామాల్లో ఉత్సాహంగా శోభాయాత్రలు

నస్పూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నస్పూర్‌లో నవరాత్రులు పూజలందుకున్న గణనాథులు శుక్రవారం నిర్వహించిన నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా జరిగింది. నస్పూర్ ఏరియాలో దాదాపు 154 గణపతి మండపాలు ఏర్పాటు చేశారు. తొమ్మిదిరోజుల పాటు ఆయాప్రాంతాల్లో భక్తులసందడితో పూజలం దుకున్న గణపయ్యలు నిమజ్జనానికి పయణ మయ్యారు. సీసీసీకార్నర్ వద్ద హిందూ ఉత్సవసమితి ఆధ్వర్యంలో నిమజ్జనానికి వెళ తున్న గణపయ్యకు స్వాగతం పలికారు. అనం తరం గణనాథులు గోదావరి నదికి నిమజ్జనం కోసం తరలివెళ్లాయి. నిమజ్జన శోభా యాత్ర సందర్భంగా నస్పూర్ ఎస్సై ఉపేందర్‌రావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

దండేపల్లి : మండలంలోని పలు గ్రామా ల్లో వినాయక నిమజ్జనం అట్టహాసంగా సాగిం ది. గణనాథులు శుక్రవారం గంగమ్మ ఒడికి చేరాడు. ఊరురా గణనాథులను శోభా యాత్ర గా తీసుకెళ్లి గూడెం గోదావరినదిలో నిమజ్జనం చేశారు. వేడుకలను దండేపల్లి ఎంపీడీవో ప్రసాద్, డీటీ మాధవి, లక్షెట్టిపేట సీఐ రమ ణామూర్తి, ఎస్సైలు తహసినోద్దీన్, గోపతి సురే ష్, ఎంపీవో రామ్‌ప్రసాద్, పర్యవేక్షించారు.

మందమర్రిరూరల్ : మండలంలో వినాయక నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వి నాయక విగ్రహాలతో..

(తరువాయి 7లో)



శ్రీరాంపూర్‌లో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు



కాసిపేటలో..



బెల్లంపల్లిలో..



మందమర్రిలో..



నస్పూర్‌లో మహిళల కోలాటాలు..



మందమర్రిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు..

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం జరగాలి

- మంచిర్యాల డీసీపీ భాస్కర్
- గూడెం గోదావరిలో ఏర్పాట్ల పరిశీలన



గూడెం గోదావరి నది వద్ద నిమజ్జన స్థలాన్ని పరిశీలిస్తున్న డీసీపీ, సీఐ, ఎస్సైలు

దండేపల్లి సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): గణేష్ నిమజ్జన ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ప్రతి ఒక్కరూ నిమజ్జన వేడుకలను నిర్వహించుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. శుక్రవారం దండేపల్లి మండలం గూడెం గోదావరినది వద్ద నిమజ్జన చేసే ప్రదేశంను, ఏర్పాటులను పోలీసు సిబ్బందితో కలిసి పరిశీలిం చారు. డీసీపీ మాట్లాడుతూ నిర్వాహకులు ఎవరిని నదిలోకి వెళ్లకుండా భారీ క్రేన్‌ల సాయంతో విగ్రహాలను నిమజ్జనం చేసేలా తగ్గిన ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జర గకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు డీసీపీ వెల్లడించారు. అనంతరం పోలీసు సిబ్బందితో గోదావరి తీరం వద్ద ఏర్పాటు తీరుపై ఆరా తీశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. డీసీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్ లక్షెట్టిపేట సీఐ రమణామూర్తి, దండేపల్లి, లక్షెట్టిపేట ఎస్సైలు తహసినోద్దీన్, సురేష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, పోలీసులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

లక్షెట్టిపేట: గణేష్ నిమజ్జన వేడుకలను ప్రతీ ఒక్కరూ ప్రశాంతంగా జరుపుకోవాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ మండపాల నిర్వహకులకు సూచించారు. శుక్రవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా లక్షెట్టిపేట పట్టణంలోని పలు వినాయక మండపాలను డీసీపీ పరిశీలించారు. నిర్వాహకులకు పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా ముందుగానే రూట్ మ్యాప్‌లను నిర్వాహకులకు తెలియజేయాలని చిన్నపిల్లలను నిమజ్జనం జరిగే గోదావరి, చెరువుల వద్దకు పోకుండా ఆంక్షలు విధించాలన్నారు. పట్టణంలోని ఆంధ్రబోర్‌లో గల ఏసీవైసీ భక్త మండలి సభ్యులు డీసీపీని శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో డీసీపీ వెంట లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్సై గోపతి సురేష్ ఉన్నారు.

నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన



ఇందారం బ్రిడ్జి వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

జైపూర్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): వినాయక నిమజ్జనాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని కలెక్టర్ కుమార్‌దీపక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఇందారం గోదావరివంతెన వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణపతి శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో రూట్‌మ్యాప్ రూపొందించామన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన గణపతి మండళ్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని, దీనికి అనుగుణంగా రూట్‌మ్యాప్‌ను ఆయా మండపాల నిర్వహకులు అనుసరించాలన్నారు. నిమజ్జన ప్రదేశాల్లో విద్యుత్, పోలీసు, మత్స్య, రెవెన్యూ సంబంధితశాఖల సమన్వయంతో ఏర్పాటుచేశామన్నారు. ప్రజల భద్రతదృష్ట్యా పోలీసుబందోబస్తు ఏర్పాటు చేయడం, నిమజ్జన ప్రదేశాల్లో క్రేన్‌లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుమన్, తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి సహకరించండి

జన్నారం, సెప్టెంబరు5 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని జన్నారం మండలం అభివృద్ధికి సహకరించాలని కోరుతూ శుక్రవారం పార్లమెంటు సభ్యుడు గేడెం నగేశ్ మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు మధుసూదన్ రావు మాట్లాడుతూ మండలంలోని రోటిగూడ గ్రామానికి వెళ్లే ప్ర. దాన రహదారిపై ఉన్న బండొర్రెపై హైలేవల్ వంతెన, మహ్మదాబాద్, రోటిగూడ గ్రామాల మధ్యన ఉన్న నాలులు కిలో మీటర్ల పొడవు బీటీ రోడ్డు నిర్మాణం, చింతా గూడ గ్రామంలోని లక్ష్మీదేవి టెంపుల్‌రోడ్డు, నల్లపోచమ్మకు వెళ్లే రోడ్డుతో పాటు మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి, పొన్కల్ పట్టణంలో రోడ్డువెడల్పుతో పాటు సెంట్రల్‌లైటింట్ సిస్టం, రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీ నిర్మాణంతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమస్యలను పరిష్క రించాలని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు కొం తం శంకరయ్య, నరహరి, శ్రీనివాస్, గోపాల్, రాజన్నలు పాల్గొన్నారు.

మంచిర్యాల ఆధ్యాత్మిక కేంద్రంగా విలసిల్లాలి

- డీసీపీ భాస్కర్

మంచిర్యాల క్రైం, సెప్టెంబరు5(ఆంధ్రజ్యోతి): మంచిర్యాల జిల్లా ఆధ్యా త్మికంగా కేంద్రంగా విలసిల్లాలని శాంతియుతంగా నిమజ్జన వేడుకలు జరుపుకోవాలని డీసీపీ భాస్కర్ అన్నారు. పట్టణంలోని వంద ఫీట్ల రోడ్డు వద్ద అంజనిపుత్ర గణేష్ మండపం వద్ద నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆయన పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజనిపుత్ర ఎస్టేట్ ఛైర్మన్ గుర్రాల శ్రీధర్ ఎండీ పిల్లిరవి సన్మానించారు. ఆయన మాట్లాడుతూ మంచిర్యాల భిన్నత్వంలో ఏకత్వంగా ప్రతి పండుగను ఎంతో శాంతియుతంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సూరినేని కిషన్, రాచర్ల సదానందం, డైరెక్టర్, సిబ్బంది పాల్గొన్నారు.

గణనాథుడికి మాజీ ఎమ్మెల్యే పూజలు

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని హైటెక్ సిటీలోని హరిహర దేవాలయంలో ఏర్పాటు చేసిన గణనాథునికి శుక్రవారం మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే విశ్వనాథ ఆలయంలో గణనాథున్ని దర్శించుకుని పూజలు చేశారు. నియోజక వర్గంలోని ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

ధ్వజ స్తంభం ఏర్పాటుకు విరాళం

లక్షెట్టిపేట, సెప్టెంబరు, 5 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట పట్టణంలోని బీట్‌బజార్‌లో గల శ్రీకన్యకా పరమేశ్వరి ఆలయంలో ధ్వజస్థంభం నిర్మాణంకోసం భక్తుడు రూ.2.21 లక్షలు శుక్రవారం విరాళంగా అందించాడు. పట్టణంకు చెందిన వ్యాపారి బజ్జూరిమోహన్ హేమలత దంపతుల కుమారులు ప్రసుత్తం అమేరికాలో ఉంటుం న్నారు. తన కుమారులు లవన్‌కుమార్, లాకేష్‌లు ఇట్టివిరాళంను అందిచనట్లు మోహన్ తెలిపారు. ధ్వజస్థంబం నిర్మాణంకు విరాళం అందజేసిన దాతలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా శాలు వాలతో సన్మానించారు.

బీఆర్‌ఎస్ హయాంలో యూరియా కొరత లేదు

- మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు

లక్షెట్టిపేట, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి): బీఆర్‌ఎస్ హయాంలో యూరియా కొరత లేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో యూరియా కోసం రైతులు క్యూ కట్టి తిప్పలు పడుతున్నారని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఐబీలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన వడ్ల దోపిడీపై విచారణ జరిపిస్తానన్న ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు తర్వాత కూడా జరిగిన కొనగోళ్లపై తక్షణమే సీబీసీఐడీ విచారణ జరిపించాలని అన్నారు. రైతుల కష్టాలపై ప్రస్థుత ఎమ్మెల్యేకు అవగాహన లేదన్న విషయం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రైతులు ఎప్పుడు కూడా బీఆర్ ఎస్ పదేళ్ల పాలనలో యూరియా కోసం లైన్లు కట్టిన దాఖలాలు లేవన్నారు. గత ప్రభుత్వంలో వరదలు వచ్చినా కూడా సమయ స్పూర్తితో ఇటు గ్రామాల్లో అటు మంచిర్యాల వరద ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలు చేపట్టామన్నారు. నోరు ఉంది కదా అని మాట్లాడటం కాదని వరదలు వచ్చిన తర్వాత అధికారులు నష్టం అంచనా వేస్తారన్న విషయం గుర్తు ఉంచు కోవాలని వాటిపై ఎలాంటి అవగాహన మన ఎమ్మెల్యేకు లేదంటూ విమర్శించారు. సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పాదం శ్రీనివాస్, మండల అధ్యక్షుడు చుంచు చిన్నయ్య, లక్షెట్టిపేట మున్సిపల్ మాజీ ఛైర్మన్ నలుమాసు కాంతయ్య, వైస్ ఛైర్మన్ పోడేటి శ్రీనివాస్ గౌడ్, డీసీఎమ్మెస్ ఛైర్మన్ తిప్పని లింగన్న, డీసీఎమ్మెస్ మాజీ ఛైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రాయమల్లు, అంకతి గంగాధర్, చాంద్, శాబొద్దీన్, తిరుపతి పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న నల్లకోటమ్మ లక్ష్మయ్య మెమోరియల్ ట్రస్టు సభ్యులు



చెన్నూరులో ఉపాధ్యాయులకు సన్మానం

మంచిర్యాల కలెక్టరేట్, సెప్టెంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో గల గణేష్ మండపం వద్ద బీజేపీ నాయకులు శుక్రవారం 15మంది ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. బీజేపీ నాయకుడు తుల మధుసూదన్‌రావు, బీజేపీ నాయకులు మున్నారాజాసిసోడియా, శ్రీనివాస్, ప్రసన్నలక్ష్మీ, రమారామాచారి, సరళదేవి, వాసంతి, గీత, రమేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

లక్షెట్టిపేట: పట్టణంలోని విశ్రాంతి భవనంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం సుమారు 13మంది ఉపాధ్యాయులను, విశ్రాంత ఉపాధ్యాయులను శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ప్రముఖ వైద్యుడు శరత్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ ఎండి,ఆరీఫ్ పాల్గొన్నారు.

తాండూర్ : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని తాండూర్‌లో శుక్రవారం తాండూర్ తెలంగాణ లయన్స్‌క్లబ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయులు మాసాడి సత్యనారాయణ, సంతోష్, రామకృష్ణ, శ్రీకాంత్,ఆనంద్,చంద్రశేఖర్, సైదం వెంకటేశం, విరీషాలను ఘనంగా శాలువాలతో సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు దేవరకొండ రాజయ్య, సెక్రటరీ బాల ప్రసాద్‌మారు పాల్గొన్నారు.

మంచిర్యాల క్రైం: నల్లకోటమ్మ లక్ష్మయ్య మెమోరియట్ ట్రస్టు ఆధ్వర్యంలో 22 మంది ఉపాధ్యా యులకు చిలువేరు పున్నం, పల్లె భూమేశ్‌లు, వాకర్‌క్లబ్ సభ్యులు ఉపాధ్యాయులను సన్మానించారు.

కాసిపేట : దేవాపూర్ డీఏవీ స్కూల్‌లో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఎంఈవో వెంకటేశ్వరస్వామి పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమపౌరులుగా ఎదగాలన్నారు. లయన్స్‌క్లబ్ దేవాపూర్ ఓరియంట్ గోల్డ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. లయన్స్‌క్లబ్ మైక్రోక్యాబినెట్ సీఎస్‌సీ ఫోరం చైర్మన్‌గొంది వెంకటరమణ, లయన్స్‌క్లబ్‌అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఉటూరి సాయికుమార్, కోశాధికారి నిఖిల్‌రెడ్డి, ప్రసాద్, రాజు, మాజీసర్పంచు విజయలక్ష్మీ, సునీత, ప్రిన్సిపల్ కిరణ్ పాల్గొన్నారు.

చెన్నూరు : చెన్నూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంఈవో దత్తుకుమార్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్‌రెడ్డి, ఉమ, పద్మ, శైలజ, రాజేందర్, చిన్నపోశం, అరుణకుమారి, ఎంఆర్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.